# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 361 | పేజీలు: 4 | వెల: 4/- | మంగళవారం ● 16, జులై 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## గ్రామపంచాయతీలో నిధుల కొరత నిజమే

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



ఖమ్మం,జూలై15(నమస్తే ఉదయం): గ్రామపంచాయతీలో నిధుల కొరత ఉన్న మాట వాస్తవమే అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా తిరుమల పాలెం మండలం జల్లేపల్లి గ్రామంలో విష జ్వరాల భారిన పడిన వారిని మంత్రి సందర్శించారు. గత గడిచిన పది సంవత్సరాల కాలంలో గ్రామాల్లో మౌలిక వస్తులపై నిర్లక్ష్యం వహించటం వల్ల ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. మొన్నటి వరకు నేను నియోజకవర్గంలో ప్రతి గ్రామం తిరిగానని తెలిపారు. వందలాదిగా నాకు అప్లికేషన్లు వచ్చాయి గ్రామాల్లో మౌలిక వసతులు

మిగతా.. 2లో




## బీసీ రిజర్వేషన్ల పెంపునకు కార్యాచరణ

- స్థానిక ఎన్నికలపై సిఎం రేవంత్ దృష్టి
- సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష

హైదరాబాద్,జూలై15 (నమస్తే ఉదయం): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పంచాయతీల ఎన్నికలకు సంబంధించి బీసీ రిజర్వేషన్ల పెంపుపై సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలు, రాబోయే ఎన్నికల్లో వాటి పెంపునకు సంబంధించిన అంశాలను వెల్లడించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. గత పంచాయతీ ఎన్నికల అనుసరించిన విధానం, రానున్న పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న తీరును అధికారులు సీఎం రేవంత్‌కు వివరించారు. ఇప్పటికే కుల గణనకు ఆమోదం తెలిపినందున, దాని ఆధారంగా పంచాయతీ ఎన్నికలకు వెళ్తే ఎలా ఉంటుందని, అందుకు ఎంత సమయం తీసుకుంటారని సీఎం అధికారులను ప్రశ్నించారు. కర్ణాటకలో 2015 లో, బిహార్‌లో 2023లో కుల గణన చేశారని, ఆంధ్రప్రదేశ్‌లో కుల గణన చేసిన వివరాలు ఇంకా బయటపెట్టలేదని అధికారులు వివరించారు. 2011లో కేంద్ర ప్రభుత్వం అనుసరించిన కుల గణన ఫార్మాట్ 53 కాలమ్స్‌తో ఉందని, దానికి మరో మూడు కాలమ్స్ జోడించి కుల గణన చేపడితే కనీసం అయిదున్నర నెలల సమయం పడుతుందని అధికారులు వివరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుతో పాటు స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఆగిపోకుండా త్వరగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సమావేశంలో రిజర్వేషన్ల పెంపు అంశంపై సుదీర్ఘ చర్చ సాగింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనరసింహ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రాష్ట్ర మాజీ మంత్రి కె.జానారెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రిజర్వేషన్ల పెంపు సాధ్యాసాధ్యాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి తెలంగాణలో జరిగిన పంచాయతీ ఎన్నికల వరకు అనుసరించిన విధానాలు, వివిధ రాష్ట్రాల స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో దాఖలైన కేసులు, వాటి తీర్పులు, పర్యవసానాలను మాజీ మంత్రి జానారెడ్డి వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలుకు ఇప్పటి వరకు అనుసరించిన

మిగతా.. 2లో

## గద్వాల అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తాం

### గట్టు ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తాం : సీఎం రేవంత్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి,జూలై 15(నమస్తే ఉదయం): గట్టు ఎత్తిపోతల పథకం రిజర్వాయర్ నిర్మాణానికి నిధుల విడుదల చేసి సకాలంలో నిర్మాణ పనులు పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్‌లో సీఎం క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని గద్వాల



సీఎం రేవంత్ రెడ్డికి నియోజకవర్గ అభివృద్ధిపై వివరిస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా గద్వాల నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టు నిర్మాణ పనులు, అభివృద్ధి పనులపై సిఎంకు వినతి పత్రం అందజేశారు. గద్వాల నియోజకవర్గంలోని నెట్టెంపాడు, ర్యాలంపాడు, ప్రాజెక్టుల నిర్మాణంలో నీటి సామర్థ్యంలో పెంచాలని, అదే విధంగా గట్టు ఎత్తిపోతల పథకం నీటి సామర్థ్యాన్ని పెంచుతూ నిర్మాణానికి నిధులను విడుదల చేయాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు పెండింగ్ పనుల కోసం నిధులను విడుదల చేయాలని విన్నవించారు. అదేవిధంగా గద్వాల నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై సీఎం దృష్టికి తీసుకెళ్లి, గద్వాల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరినట్లు తెలిపారు.

ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి స్థానుకూలంగా స్పందించి గద్వాలపై ప్రత్యేకంగా దృష్టి సారించి, త్వరతిగతిన అభివృద్ధి పనులు పూర్తయ్యే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు గద్వాల ఎమ్మెల్యే బండ్ల వెల్లడించారు.




## వ్యవసాయాన్ని ఆదుకునేలా రైతు భరోసా..

- ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క
- అర్హులైన వారికే రైతు భరోస
- సన్న గారు చిన్నకారు రైతులకే చేయూత
- హామీ అమలుకే ప్రజాభిప్రాయ సేకరణ
- వెల్లడించిన ఉపముఖ్యమంత్రి భట్టి, మంత్రులు పొంగులేటి, తుమ్మల, కొండ సురేఖ, సీతక్క

వరంగల్, ప్రతినిధి 15 జులై (నమస్తే ఉదయం): వ్యవసాయాన్ని ఆదుకునేలా రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క పేర్కొన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో లిరైతు భరోసాలి పథక విధివిధానాలపై ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి విస్తృత సమావేశం నిర్వహించగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్ మల్లు భట్టి విక్రమార్క, సభ్యులైన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రు నాయక్, ఎంపీ లు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, తదితరులు హాజరయ్యారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రైతు భరోసా పథకాన్ని అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సమావేశాలను నిర్వహించి రైతుల అభిప్రాయాల మేరకు శాసనసభ సమావేశాల్లో చర్చించిన అంశాలను తీర్మానం చేయనున్నట్లు అన్నారు. ఎన్నికలకు ముందు హామీలను ప్రకటించామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హామీలను ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. వరంగల్ లో నిర్వహించిన సమావేశంలో రాహుల్ గాంధీ రైతులకు పలు గ్యారెంటీలను ప్రకటించారని అన్నారు. మహిళలకు సంబంధించి ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. సబ్సిడీ గ్యాస్ సిలిండర్లకు సంబంధించి చర్యలు మొదలు పెట్టామని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీని అమలు చేస్తున్నామన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళను అందించనున్నట్లు పేర్కొన్నారు.

సాగు కోసం రైతులకు ఒక దఫా పంట సాయాన్ని చెల్లించామని తెలిపారు. రాష్ట్రంలోని రైతులందరి అభిప్రాయాల మేరకు ప్రజా ప్రభుత్వం రైతు భరోసా పై నిర్ణయం తీసుకుంటుందన్నారు.

మిగతా.. 2లో

## ఇక ఆన్‌లైన్‌లో సీఎం రిలీఫ్ ఫండ్

- అమల్లోకి వచ్చిన ఆన్‌లైన్ విధానం



హైదరాబాద్,జూలై15(నమస్తే ఉదయం): రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తులను ఆన్‌లైన్ స్వీకరణకు శ్రీకారం చుట్టింది. సోమవారం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను రాష్ట్ర ప్రభుత్వం స్వీకరిస్తోంది. అందులో భాగంగా

మిగతా.. 2లో



## భారాసాను వీడిన మరో ఎమ్మెల్యే

- కాంగ్రెస్‌లో చేరిన గూడెం మహిపాల్ రెడ్డి
- కండువా కప్పి ఆహ్వానించిన సిఎం రేవంత్

హైదరాబాద్,జూలై15(నమస్తే ఉదయం): భారాసకు మరో షాక్ తగిలింది. మరో ఎమ్మెల్యే పార్టీని వీడారు. ఆ పార్టీ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో ఆయన పార్టీ కండువా కప్పుకొన్నారు. ఆయనతోపాటు జహీరాబాద్ భారాస ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కూడా హస్తం గూటికి చేరారు. మహిపాల్‌రెడ్డి 2014 నుంచి వరుసగా మూడుసార్లు భారాస నుంచి గెలుపొందారు. ఇప్పటికే భారాస నుంచి కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, అరికెపూడి గాంధీ, ప్రకాశ్‌గౌడ్, కాలేరు యాదయ్య, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, సంజయ్, కృష్ణమోహన్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. మరికొందరు ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ నుంచి పలువురు త్వరలో కాంగ్రెస్‌లో చేరనున్నట్టు విస్తృతంగా ప్రచారం జరుగుతోంది.



మీడియాతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ యువనేత కార్తీక్ రెడ్డి

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ టిఆర్ఎస్‌ను వీడడానికి కారణం ఏంటి..?

ఏం అభివృద్ధి చేయడం కోసం ప్రకాష్ గౌడ్ పార్టీ మారాడో చెప్పాలి

కాంగ్రెసులో చేరి ఆయన ఏం సాధిస్తారు.

సూటిగా ప్రశ్నించిన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి.

పార్టీ నాయకులకు అండగా ఉంటాను. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తా...


శంషాబాద్, జూలై 15(నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఏమి సాధించడం కోసం టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారో ప్రజలకు తెలియజేయాలని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ప్రశ్నించారు. సోమవారం శంషాబాద్ లోని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రకాష్ గౌడ్ వివరిస్తున్న విధానం పై తీవ్రంగా మండిపడ్డారు. రెండుసార్లు

మిగతా.. 2లో

## బిఆర్ఎస్ ఎమ్మెల్యేల హక్కులకు భంగం

- ప్రోటోకాల్ పాటించకుండా అవమానం
- సబితా ఇంద్రారెడ్డి ఘటపై స్పీకర్‌కు కెటిఆర్ లేఖ

హైదరాబాద్,జూలై15(నమస్తే ఉదయం): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి భారాస ఎమ్మెల్యేల హక్కులను కాలరాసే విధంగా కొత్త సంస్కృతిని తీసుకొచ్చిందని, కావాలనే విపక్ష ఎమ్మెల్యేల హక్కులకు భంగం



కలిగిస్తోందని భారాస నేత కేటీఆర్ ఆక్షేపించారు. ప్రోటోకాల్ ఉల్లంఘటనలకు సంబంధించి ఆయన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు లేఖ రాశారు. ప్రతి సందర్భంలో ప్రోటోకాల్ ఉల్లంఘనలకు పాల్పడుతూ రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని పేర్కొన్నారు. ప్రజలు ఎన్నుకొన్న ఎమ్మెల్యేలకు స్థానిక నియోజకవర్గంలో జరిగే ఏ పనికి సంబంధించైనా ప్రోటోకాల్ ఉంటుంది. కాంగ్రెస్ నాయకులుకావాలని భారాస ఎమ్మెల్యేలను అవమానించే లా ప్రోటోకాల్ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్దిదారులకు అందించాల్సిన చెక్కులను స్థానిక ఎమ్మెల్యేలను కాదని, కాంగ్రెస్ నాయకులే పంపిణీ చేస్తున్నారు. హుజూరాబాద్, మహేశ్వరం, అసిఫాబాద్ సహా భారాస ఎమ్మెల్యేలు ఉన్న చాలా నియోజకవర్గాల్లో ఇలాగే జరుగుతోంది. శాసన సభ్యుల హక్కులు, వారికి ప్రోటోకాల్ పరిరక్షణ, గౌరవానికి భంగం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత శాసన సభాపతిదే అని లేఖలో కేటీఆర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేల హక్కుల రక్షణ విషయంలో సభాపతి అధికారాలను వినియోగించి చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ను కోరారు. ఈ మేరకు వెంటనే సీఎస్ సహా అన్ని

మిగతా.. 2లో



## కాళేశ్వరం లోపాలపై విచారణ

- జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ దూకుడు
- కమిషన్ ముందు స్మితా సబర్వాల్ తదితరులు హాజరు

హైదరాబాద్,జూలై15(నమస్తే ఉదయం): కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, అవకతవకలపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ సోమవారం) దాదాపు 10మంది ఐఏఎస్‌లను విచారించింది. కమిషన్ ఎదుట స్మితా సబర్వాల్, రజత్ కుమార్, వికాస్ రాజ్, రామకృష్ణారావు, రాహుల్ బొజ్జా, ఎస్.కె.జోషి, కంచర్ల రఘు హాజరయ్యారు. ఇందులో పలువురు తాజా, మాజీ సీనియర్ ఐఏఎస్ అధికారులు ఉన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుల నిర్మాణంలో కీలక నిర్ణయాలు, అమలు చేసిన విధానాలపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ వారిని ప్రశ్నించింది. నిర్మాణ లోపాలపై కీలక ప్రశ్నలను చంద్రఘోష్ కమిషన్ వారికి సంధించింది. దీనిపై ఐఏఎస్ అధికారులు వివరణ

మిగతా.. 2లో



## రసాభాసగా చెక్కుల పంపిణీ కార్యక్రమం

- ప్రోటోకాల్ పాటించలేందటూ ఎమ్మెల్యే సబిత నిరసన

హైదరాబాద్,జూలై15(నమస్తే ఉదయం): మహేశ్వరం నియోజకవర్గం, ఆర్కేపురం డివిజన్ ఖిల్లా మైసమ్మ దేవాలయంలో బోనాల పండుగ చెక్కుల పంపిణీ కార్యక్రమం రసాభాసగా మారింది. ప్రొటోకాల్ ఉల్లంఘించి ఓడిపోయిన కాంగ్రెస్ నాయకునితో చెక్కులు పంపిణీ చేయించడంపై మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వేదిక కింద కూర్చొని సబితా ఇంద్రారెడ్డి నిరసన వ్యక్తం

మిగతా.. 2లో

## బీసీ రిజర్వేషన్ల పెంపునకు కార్యాచరణ

(మొదటిపేజీ తరువాత)

విధానాలపై కాల క్రమ పట్టిక రూపొందించాలని, ఏవైనా సందేహాలు వస్తే మాజీ మంత్రి జానారెడ్డితో పాటు పంచాయతీరాజ్ శాఖ నిపుణులు, మాజీ ఉన్నతాధికారుల సలహాలు తీసుకోవాలని, చట్టపరమైన విషయాల్లో అడ్వకేట్ జనరల్‌తో చర్చించాలని సూచించారు.

మిగతా రాష్ట్రాలు రిజర్వేషన్ల విషయంలో అనుసరిస్తున్న విషయాలపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. త్వరగా ఆయా అంశాలపై నివేదిక రూపొందిస్తే శాసనసభ సమావేశాలకు ముందే మరోసారి సమావేశమై ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకుందామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి డాక్టర్ జి.చంద్రశేఖర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్, న్యాయశాఖ కార్యదర్శి రెండ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఇక ఆన్‌లైన్‌లో సీఎం రిలీఫ్ ఫండ్

(మొదటిపేజీ తరువాత)

ఆన్‌లైన్ లింక్‌ను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇందుకోసం స్థానిక మంత్రి, ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీలకు లాగిన్ ఐడీని ప్రభుత్వం కేటాయించింది. వారి వద్దకు వెళితే సిఎంఆర్ఎఫ్ ఆన్‌లైన్ పోర్టల్‌లో పేషెంట్ల వివరాలు నమోదు చేస్తారు. బాధితులు సమర్పించిన సర్టిఫికెట్లు సరైనవా? కాదా అనే వివరాలను తెలుసుకోవడానికి పోర్టల్‌లో ప్రత్యేక విధానాన్ని ఏర్పాటు చేశారు. తాజాగా సిఎంఆర్ఎఫ్ పారదర్శకంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందుకోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో వెబ్‌సైట్‌ను రూపొందించారు. గత ప్రభుత్వ హయాంలో సిఎంఆర్ఎఫ్ నిధుల మళ్లీంపు నేపథ్యంలో ఈ విధానాన్ని రూపొందించారు. ఇక నుంచి ముఖ్యమంత్రి ప్రావిడెంట్ ఫండ్ దరఖాస్తులను ఈ వెబ్‌సైట్‌లోనే అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. స్థానిక మంత్రి, ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీలు సిఎంఆర్ఎఫ్ కోసం తమ వద్దకు వచ్చే వారి వివరాలను తీసుకుని వారి సిఫార్సు లేఖను అప్‌లోడ్ చేస్తారు. దరఖాస్తులో సంబంధిత దరఖాస్తుదారు బ్యాంకు ఖాతా నంబర్‌ను తప్పనిసరిగా నమోదు చేయనున్నారు. దరఖాస్తును అప్‌లోడ్ చేసిన తర్వాత సిఎంఆర్ఎఫ్‌కి సంబంధించిన కోడ్ ఇస్తారు.ఆ కోడ్ ఆధారంగా ఒరిజినల్ మెడికల్ బిల్లులను సెక్రటేరియట్‌కు సమర్పించాలి. నిర్ధారణ కోసం ఆన్‌లైన్ దరఖాస్తు సంబంధిత ఆసుపత్రులకు పంపిస్తారు. అన్ని వివరాలు సరిగ్గా ఉంటే, సిఎంఆర్ఎఫ్ దరఖాస్తు ఆమోదిస్తారు. అనంతరం లబ్దిదారునికి చెక్కు తయారవుతుంది. దరఖాస్తుదారు ఖాతా నంబర్ చెక్కుపై ముద్రించబడుతుంది. దీంతో చెక్ పక్కదారి పట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆ తర్వాత ప్రజాప్రతినిధులు స్వయంగా దరఖాస్తుదారులకు చెక్కులను అందజేస్తారు.

## రసాభాసగా చెక్కుల పంపిణీ కార్యక్రమం

(మొదటిపేజీ తరువాత)

చేశారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం నుండి చేపట్టే ఏ కార్యక్రమమైనా పార్టీ పరంగా చేస్తాం.. ఓడిపోయిన వ్యక్తుల చేతనే కార్యక్రమాలను నిర్వహిస్తామని ఒక చట్టం తీసుకొస్తే తమకేమీ ఇబ్బంది లేదని తెలిపారు. గెలిచిన వ్యక్తులు అంటే గౌరవం లేకుండా రాజకీయ ఏజెండాగానే పాలన నడిపిస్తున్నారని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు.

రాష్ట్రంలో అత్యాచారాలు, దోపిడీలు చేస్తుంటే ఈ ప్రభుత్వం కళ్లు మూసుకొని పాలన కొనసాగిస్తుందని ఆమె విమర్శించారు. నిరుద్యోగులంతా రోడ్డుపైకి వచ్చి ధర్నాలు చేస్తుంటే ఈ ప్రభుత్వానికి కనపడటం లేదని ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధులను గౌరవించే సంస్కృతిని ఈ ప్రభుత్వం మర్చిపోతుందని, స్పీకర్ ఈ వ్యవస్థను గాడిలో పెట్టాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యేల హక్కులకు భంగం

(మొదటిపేజీ తరువాత)

జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. 'మూడుసార్లు మంత్రి, ఐదు సార్లు ఎమ్మెల్యే అయిన మహిళా ప్రజాప్రతినిధికి ఇందిరమ్మ రాజ్యంలో గౌరవం లేదా? ప్రజలు గెలిపించిన నాయకులకు విలువ లేదా?' అని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని విస్మరించి.. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి, మూడోస్థానానికి పరిమితమైన కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి అధికార యంత్రాంగం సెల్యూట్ కొట్టడం ఏంటని మండిపడ్డారు. ప్రభుత్వ కార్యక్రమాలు, సమావేశాల్లో ప్రజాప్రతినిధులకు ప్రోటోకాల్ పాటించడం లేదని, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించిన ఆయన.. ప్రోటోకాల్ విషయంలో ప్రజాప్రతినిధులకు జరుగుతోన్న అవమానం పట్ల స్పీకర్ వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

## కాళేశ్వరం లోపాలపై విచారణ

(మొదటిపేజీ తరువాత)

ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రాజెక్టులపై తీసుకున్న నిర్ణయాలు, వాటి అమలు తీరు తదితర వివరాలను కమిషన్‌కు వివరించారు. నంతరం ఇప్పటివరకు చెప్పిన వివరాలను అఫిడవిట్ రూపంలో వారం రోజుల్లోగా సమర్పించాలని కమిషన్ ఆదేశించగా.. విచారణకు పూర్తిగా సహకరిస్తామని ఐఏఎస్, మాజీ ఐఏఎస్‌లు చెప్పారు. అయితే తెలంగాణ బ్జడెట్ సమావేశాల నేపథ్యంలో మరింత గడువు కావాలని ప్రస్తుత ÷నాన్స్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు కోరారు.

దీంతో ఆగస్టు 5లోపు అఫిడవిట్ సమర్పించాలని కమిషన్ ఆదేశించింది. విచారణకు స్మితా సబర్వాల్, రజత్ కుమార్, వికాస్ రాజ్, రామకృష్ణారావు, రాహుల్ బొజ్జా, కంచర్ల రఘు ప్రత్యక్షంగా హాజరు కాగా.. ఎస్.కె.జోషి మాత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. మాజీ సీఎస్ సోమేష్ కుమార్ సైతం ఇవాళ జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ ఎదుట హాజరుకానున్నారు.

# వ్యవసాయాన్ని ఆదుకునేలా రైతు భరోసా..

(మొదటిపేజీ తరువాత)

కేబినెట్ సబ్ కమిటీ రైతుల అభిప్రాయాలను రాష్ట్రవ్యాప్తంగా తీసుకుంటుందని, రైతుల అభిప్రాయాల మేరకు శాసనసభలో అన్ని రాజకీయ పార్టీల సమక్షంలో చర్చించి రైతు భరోసా కోసం తీర్మానం చేయనున్నట్లు చెప్పారు. రైతులకు పంట సాయం కోసం ప్రభుత్వం అందించే ప్రతి పైసా ఎక్కడ కూడా దుర్వినియోగం కాకూడదనే రైతులు, రైతు సంఘాలు, ప్రజా ప్రతినిధులు అభిప్రాయాలను ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా నిర్వహిస్తున్న సమావేశాల్లో సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు కట్టే పన్ను లతో ప్రజల సంక్షేమం కోసం పథకాలను అందిస్తున్నామని అన్నారు. రైతు భరోసా విషయంలో ప్రజల అభిప్రాయమే జీవోగా రాబోతుందన్నారు. సంపూర్ణంగా ప్రజలు ఏమి చెబితే దాన్నే అమలు చేస్తామన్నారు. తమది ప్రజా ప్రభుత్వమని.. ప్రజల ఆలోచనల మేరకు నిర్ణయం తీసుకుంటుందన్నారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా విషయంలో సమావేశాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశాల్లో ప్రతి రైతు చెప్పిన విషయాన్ని పరిగణనలోకి తీసుకొని వాటిపై చర్చిస్తామన్నారు. లిరాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూలి గత ఆరు నెలల క్రితం తమ ప్రభుత్వం ఏర్పడిందని, తెలం గాణలో అత్యంత ప్రాధాన్యత కలిగిన వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయాలని సోనియా గాంధీ, రాహుల్ గాంధీల సూచనల మేరకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ ఆగస్టులో అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం విధివిధానాల రూపకల్పన జరుగు తుందన్నారు. రైతుల ఖాతాల్లో 7562 కోట్ల రూపాయలను ప్రభుత్వం జమ చేసిందన్నారు. రైతుబంధు లో జరిగిన అనేక అవకతవకలు రైతు భరోసా విషయంలో జరగకూడదనే ఉద్దేశంతోనే రైతుల అభిప్రాయాలను తీసుకొనేందుకు సమీక్ష సమావేశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సామాన్య రైతులు, చిన్న, సన్న కారు రైతులకు ఏ విధంగా మేలు జరుగుతుందనే సమావేశాల్లో అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో పంట నష్టం జరిగితే ఎలాంటి పరిహారం రాకపోయేదని అన్నారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంట నష్టపోతే బీమా ఇవ్వాలనే నిర్ణయానికి




వచ్చినట్లు తెలిపారు. లిరాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూలి పేదోడి రాజ్యం రావాలని, మంచి ప్రభుత్వం కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకున్నారని, అందుకు తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడే నాటికే 7 లక్షల కోట్ల అప్పు భారం తమకు అప్పగించారని అన్నారు. రైతును రాజు చేసే కార్యక్రమాలను తమ ఇందిరమ్మ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. రైతులను, నిరుద్యోగులను రెచ్చగొట్టే ప్రయత్నం ప్రధాన ప్రతిపక్షం చేస్తుందన్నారు. ఇన్కమ్ టాక్స్, పాన్ కార్డ్ ఉన్న రైతులకు రైతు భరోసా ఇవ్వరని చేస్తున్న దుష్ప్రచారం సరికాదన్నారు. రైతులకు సంక్షేమం విషయంలో తమ ప్రభుత్వం వెనకడుగు వేయదని, రైతుల నిర్ణయాలే ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలుగా పరిగణిస్తామన్నారు. లిరాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో అర్హులైన రైతులకు రైతు భరోసాను ఇవ్వాలనే సంకల్పంతో ఉన్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ ముఖ్యమంత్రి కి రైతుబంధు విషయంలో కటాఫ్ పెట్టుకోవాలని తాను చెప్పానని, తాను చెప్పిన విషయాన్ని వినకపోగా మిగిలిన 20% మంది రైతులకు కూడా రైతుబంధు వర్తింపజేయడంతో ప్రజాధనం దుర్వినియోగం అయిందన్నారు. ఇందిరా గాంధీ నిరుపేదలకు అందించిన భూములను ధరణి పోర్టల్ రాకతో అన్యాయం జరిగిందన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ టిఆర్ఎస్‌ను వీడడానికి కారణం ఏంటి..?

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన టిఆర్ఎస్ పార్టీని నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజలను మోసం చేసి అధికార పార్టీలోకి వెళ్లడాన్ని తీవ్రంగా ఖండించారు. కెసిఆర్ హయాంలో నాలుగు వేల కోట్ల రూపాయలతో రాజేంద్ర నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని పదే పదే చెప్పుకున్న ప్రకాష్ గౌడ్ ఇప్పుడు ఏం సాధించారని కోసం పార్టీ మారారని ఆయన ప్రశ్నించారు. ప్రకాష్ గౌడ్ భవిష్యత్తులో రాజేంద్రనగర్ నియోజకవర్గాన్నీ ఏ విధంగా అభివృద్ధి చేయాలనుకుంటున్నారో కనీసం ఆయన దగ్గర ప్రణాళిక ఉన్నదా అని ప్రశ్నించారు. ఎంతో కష్టపడి ఆయనను గెలిపించిన పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలను వంచించి పార్టీ మారడాన్ని ప్రజలు తీవ్రంగా పరిగణిస్తున్నారని అన్నారు.పార్టీ నాయకులు కార్యకర్తలకు అండగా ఉంటానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రజా ఉద్యమాన్ని చేపడుతామని అన్నారు. నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని కార్తీక్ రెడ్డి అన్నారు. విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కొనమొల్ల శ్రీనివాస్. చిన్నగండు రాజేందర్. కూచిరెడ్డి శంకర్ రెడ్డి. కూచిరెడ్డి చక్రధర్ రెడ్డి. చలివేంద్రి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో నిధుల కొరత నిజమే

(మొదటి పేజీ తరువాయి)

సరిగా లేవని తెలిపారు.మేము అంత చేసాం ఇంత చేసామనే ప్రభుత్వం ఏమి చేయలేదన్నారు. మేము ఇచ్చిన మాట ప్రకారం ఒక పాలేరు నియోజకవర్గం లోనే కాదు రాష్ట్రమంతా పేదలకు అండగా ఉంటామన్నారు.

గ్రామపంచాయతీలో నిధుల కొరత ఉన్న మాట వాస్తవమే అన్నారు. వీలైనంతవరకు ఈ రోజే ముఖ్యమంత్రితో మాట్లాడతానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలు రాష్ట్రానికి ఆయువుపట్టు అన్నారు. గ్రామీణ ప్రాంతాలకి రావలసిన నిధుల కొరతను ముఖ్యమంత్రి మంత్రులతో మాట్లాడి గ్రాంట్ వచ్చే విధంగా నేను ఏర్పాటు చేస్తానని అన్నారు. ధనిక తెలంగాణ అని చెప్పుకున్న గత ప్రభుత్వం చూస్తే మౌలిక వసతులకే కొరత కనపడుతుందని తెలిపారు.

నేను గత ప్రభుత్వం మీద నింద మోపటం కాదు మౌలిక వసతులే సరిగా చేసుకోలేకపోయారని చెప్తున్నా అన్నారు. రాబోయే రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్ని అభివృద్ధి చేస్తాం ఇదే మా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

## రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపోలో ఉద్యోగులకు క్రీడా పోటీలు

**బుద్వేల్, జూలై15(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపోలో జూలై నెలకు సంబంధించి "లక్ష్మే లక్ష్యం" కార్యక్రమం సోమవారం నిర్వహించారు. అందులో భాగంగా ఉద్యోగుల మనో వికాసాన్ని పెంపొందించడానికి, ఉద్యోగులలో పోటీ తత్వాన్ని పెంచడానికి 100 మీటర్ల రన్నింగ్, 400 మీటర్స్ ఫాస్ట్ వాకింగ్ , మ్యూజికల్ చైర్, బాస్కెట్ బాల్, మెహేందీ కాంపిటీషన్ తో పాటు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన ఉద్యోగులను ఘనంగా సత్కరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎం. శ్రీనాథ్ మాట్లాడుతూ ఆటలు మనలో శారీరక దృఢత్వాన్ని, నూతన ఉత్తేజాన్ని కలిగిస్తాయన్నారు. శారీరక అలసటను మర్చిపోయి





పోటీలలో పాల్గొన్న మహిళా కాండక్టర్లు, రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో ఉద్యోగుల ఆనందం

తిరిగి ఉత్తేజితమవుతామని తెలియజేయడం జరిగింది. బహుమతి ప్రధాన కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనాథ్, అసిస్టెంట్ మేనేజర్ రవికుమార్ , ఎస్ టి ఐ సుశీల , డిపోలోని ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

## కోరని బాల్‌రాజ్ త్వరగా కొలుకోవాలి : జర్నలిస్టులు

**బుద్వేల్, జూలై15(నమస్తే ఉదయం):** కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, బుద్వేల్ వాస్తవ్యులు కోరని బాల్‌రాజ్ త్వరగా

ను జర్నలిస్టు సంఘం నాయకులు పి. వెంకటేష్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కలిసి పర మార్శించారు. ధైర్యంగా ఉండాలని సూచించారు.



కాంగ్రెస్ నాయకులు కోరని బాల్ రాజ్‌ను పరమార్శిస్తున్న జర్నలిస్టులు

కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని జర్నలిస్టు సంఘం నాయకులు అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది రెండు రోజుల క్రితం ఇంటికి వచ్చిన కోరని బాల్ రాజ్ కోరని బాల్ రాజ్ ను పరమార్శించిన వారిలో ఎం. బుజంగరెడ్డి, ఎ.భీమయ్య, పి. సూర్యనారాయణ, ఎం.బాలసుబ్రమణ్యం, శ్రీకాంత్, కోరని మహేష్, కె. నర్సింహ, భాను ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## రైతు రుణమాఫీకి మార్గదర్శకాలు విడుదల

### రేషన్ కార్డు ఆధారంగా రైతుల గుర్తింపు

**హైదరాబాద్,జూలై15 (నమస్తే ఉదయం):** పంటల రుణమాఫీకి తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. కుటుంబానికి రూ.2లక్షల వరకు రుణమాఫీ వర్తిస్తుందని వ్యవసాయశాఖ స్పష్టం చేసింది. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 13 వరకు తీసుకున్న పంట రుణాల బకాయిలకు మాత్రమే ఈ రుణమాఫీ వర్తిస్తుందని, రైతు కుటుంబం గుర్తింపునకు రేషన్‌కార్డు ప్రామాణికమని తెలిపింది. పంట రుణమాఫీ కోసం ప్రత్యేక వెబ్ పోర్టల్ ఏర్పాటు చేయనున్నారు. రుణమాఫీ నగదు నేరుగా లబ్దిదారుల రుణఖాతాల్లోనే జమకానుంది. ఆరోహణ క్రమంలో రుణమాఫీ సొమ్ము విడుదల చేస్తారు. ఎస్‌హెచ్‌జీ, జేఎల్‌జీ, ఆర్ఎంజీ, ఎల్ఈసీఎస్ రుణాలకు, రీషెడ్యూల్ చేసిన రుణాలకు మాఫీ వర్తించదు. రుణమాఫీపై రైతుల సందేహాలు తీర్చేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. రైతు సమస్యలు ఉంటే 30 రోజుల్లో పరిష్కారించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. మరిన్ని వివరాలకు వెబ్ పోర్టల్ చూడొచ్చు. లేదా మండల సహాయ కేంద్రాలను సంప్రదించవచ్చని తెలిపింది.



అన్ని వాణిజ్య బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు, జిల్లా సహకార బ్యాంకుల నుంచి రైతులు ఈ కాలంలో రుణాలు తీసుకుంటే వారికి కూడా రుణమాఫీ వర్తించనుంది. వ్యవసాయశాఖ కమిషనర్, సంచాలకులు (డీఓఏ) పంట రుణమాఫీ 2024 పథకాన్ని అమలు చేస్తారు. హైదరాబాద్‌లో గల నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎస్ఐఐసీ) ఈ పథకానికి భాగస్వామిగా ఉంటుంది. వ్యవసాయశాఖ సంచాలకులు, ఎస్బీఐ కలిసి ఐటి పోర్టల్ నిర్వహిస్తారు. ఆ పోర్టల్‌లో ప్రతి రైతు కుటుంబానికి సంబంధించిన లోన్ అకౌంట్ డేటా సేకరణ, డేటా వాలిడేషన్, అర్హత మొత్తాన్ని నిర్ణయించడానికి సౌకర్యం ఉంటుంది. ఐటి పోర్టల్ ఆర్థికశాఖ నిర్వహించే ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్‌కి బిల్లులు సమర్పించడం, పథకానికి సంబంధించిన భాగస్వాములతో సమాచారం పంచుకోవడం, రైతులు ఇచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేకమైన మాడ్యూల్స్ ఉంటాయి. పథకం అమలు కోసం ప్రతి బ్యాంకులో ఒక అధికారిని బ్యాంకు నోడల్ అధికారిగా (బీఎస్) నియమిస్తారు. బ్యాంకు నోడల్ అధికారి బ్యాంకులకు వ్యవసాయశాఖ సంచాలకులు, ఎస్ఐసీ మధ్య సమన్వయకర్తగా వ్యవహరిస్తారు. బ్యాంక్ నోడల్ అధికారులు తమ సంబంధిత బ్యాంక్ యొక్క పంట రుణాల డేటాను డిజిటల్ సంతకం చేయాల్సి ఉంటుంది.

## ఉన్నత విద్యలో నాణ్యమైన విద్యను అభ్యసించాలి

### -సిమెన్స్ ఈడిఏ ఇండియా సీనియర్ హ్యూమన్ రిసోర్స్ మెనేజర్ ప్రగతిరాగూర్

**మొయినాబాద్ జులై 15 (నమస్తే ఉదయం):** ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులు క్రమ శిక్షణతో నాణ్యమైన విద్యను అభ్యసిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని సిమెన్స్ ఈడిఏ ఇండియా సీనియర్ హ్యూమన్ రిసోర్స్ మెనేజర్ ప్రగతిరాగూర్, హైదరాబాద్ జేపీ మెర్గాన్ చెంజ్ వైస్ ప్రెసిడెంట్ మురళీసాయి సందీప్ల పేర్కొన్నారు. మండల పరిధిలోని అజీజ్నగర్ సమీపంలో గల కేఎల్ డీమ్డ్ టూబీ యూనివర్సిటీ కళాశాలలో ఒరియంటేషన్ డే కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు వారు పాల్గొని




మాట్లాడుతూ విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన టెక్నాలజీతో నాణ్యమైన విద్యను అభ్యసించాలని సూచించారు. విద్యతో పాటు ప్రాక్టిక్స్, ప్రయోగాలు ఎంతో అవసరమన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, డేటా సైన్స్, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్లో సైబర్ సెక్యూరిటీలలో ఆధునీక కోర్సులతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగితే అనుకున్నది సాధిస్తారని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులలో క్రమశిక్షణ, ఓపిక ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ఛాన్సలర్ డాక్టర్ పార్థసారధి వర్మ, డాక్టర్ ఏ. కోటేశ్వర్రావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ మాట అంగన్వాడి బాట

### ప్రైవేట్ స్కూలు వద్దు అంగన్ వాడి ముద్దు అనే నినాదంతో బడిబాట కార్యక్రమం

**మొయినాబాద్ జులై 15 (నమస్తే ఉదయం):**
ప్రైవేట్ స్కూలు వద్దు అంగన్వాడి ముద్దు అనే నినాదంతో సోమవారం అంగన్ వాడి టీచర్లు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందించడంతోపాటు చదువుతో మంచి అలవాట్లను అంగన్వాడీలో నేర్పించడం జరుగుతుందన్నారు మండల పరిధిలోని చిలుకూరులో అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట - అంగన్వాడి బాట అనే కార్య క్రమం తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 15 నుండి 20వ తేది వరకు ఈ కార్యక్రమం. నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది చిల్కూర్ గ్రామంలో అమ్మమాట - అంగనివాడి బాట కార్యక్రమం నిర్వహించడం. జరిగింది. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం 2సం, 6 నెలలు దాటిన చిన్నారులను అంగన్వాడి కేంద్రంలోని ప్రీప్రైమరి పాఠశాలలో చేర్పించాలని ప్రభుత్వం సిద్దం చేసింది. ఇందుకోసం ఫ్రీ ప్రైమరి సిలబస్‌ను సిద్ధం చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపీడీవో సంధ్యారాణి ,గ్రామ కార్యదర్శి వెంకటేష్ గ్రామ పంచాయిత సిబ్బంది. కిశోర బాలికలు, తల్లులు, ఏఎల్ఎంఎస్‌సి కమిటీ సభ్యులు, హెల్త్ డిపార్ట్మెంట్స్ టీచర్స్ (ప్రైమరి స్కూల్ టీచర్స్, అంగవేవాడి టీవర్స్) హెల్త్ డిపార్ట్మెంట్ డాక్టర్స్ మరియు అంగనవాడి టీచర్ల్స్ ఆయాలు అంగశివాడి పిల్లలు తదితరులు పాల్గోని ఈ కార్య క్రమాన్ని ర్యాలి తీసి విజయ వంతం చేశారు.

## పొదుపు మహిళా సమాఖ్యలకు
# గౌరవ వేతనం ఇవ్వాలి...

### సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

**కూకట్‌పల్లి, జూలై 15 (నమస్తే ఉదయం):**
కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ మండల పరిధిలోని చెరబండరాజు నగర్ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన పొదుపు మహిళ సమాఖ్య లీడర్ల సమావేశంలో సీఐటీయూ యూనియన్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ మాట్లాడుతూ మహిళ సమాఖ్య లీడర్ లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 20సం.గా




పొదుపు సంఘాలు పెడుతూ వడ్డీలను వసూళ్లు చేసి జీహెచ్ఎంసి ఇస్తున్నారు. ప్రతి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోతున్నారు. 20 సం. నుండి రూపాయి లేకుండా వెట్టిచాకిరి చేస్తున్నారు. ప్రభుత్వాలు, జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి మాకు గౌరవ వేతనాలు ఇస్తారని వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. వారి ఆశలు నిరాశాలుగానే మిగిలాయని, మా శ్రమను గుర్తించి తక్షణమే మాకు గౌరవ వేతనం ఇవ్వాలని, లేని పక్షంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకురాలు ఏ. విజయ మహిళ సమాఖ్య లీడర్ లు గణిక , దేవి, సంతోషి , స్వరూప , లావణ్య,ఆనంతలక్ష్మీ, సరస్వతి, యోగేశ్వరీ, భాగ్యలక్ష్మి, లత, మధులత, కవిత,అన్నపూర్ణ, బిబి ఎస్కె, వెంకటేశ్వరి,శ్రీదేవి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే
# పరిష్కరిస్థాం: ఎస్పీ శ్రీనివాసరావు

### ప్రజావాణికి ఫిర్యాదులు వెల్లువ

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 15(నమస్తే ఉదయం):**
జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 18 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు స్వీకరించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను సావధానంగా



విన్నారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి చట్టప్రకారం తగు చర్యలు తీసుకోవాలని ఆయా సర్కిల్ అధికారులకు, ఎస్సై లకు సూచించారు.
భూ వివాదాలకు సంబందించి 10, గొడవలకు సంబందించి - 01 ప్లాట్స్ కబ్జాకు సంబంధించి - 02, పత్తి పంటను నాశనం చేయుటకు కు సంబంధించి -01, ఫోర్జరీ కి సంబంధించి - 01, వేదింపులకు సంబందించి - 01, ఇతర అంశాలకు సంబంధించి -02 ఫిర్యాదులు అందాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 15(నమస్తే ఉదయం):**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బియం సంతోష్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమానికి ప్రజల నుండి 48 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు అందజేసిన అర్జీలను జిల్లా కలెక్టర్



బి.యం. సంతోష్, అదనపు కలెక్టర్లు ముసిని వెంకటేశ్వరులు, నర్సింగరావులతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికి అప్పడు పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



గజమాలతో ఎమ్మెల్యేలను స్వాగతిస్తున్న వాల్మీకి సంఘం ప్రతినిధులు





సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పార్థసారథి, మాట్లాడుతున్న గుంతకల్ ఎమ్మెల్యే జయరాములు

# పార్టీ ఏదైన మనవాడే గెలవాలి.. అప్పుడే రాజ్యాధికారాన్ని సాధిస్తాం

**ఆత్మీయ సన్మాన సభలో ఎమ్మెల్యేలు పార్థసారథి గుమ్మనూరు జయరాములు**

**వాల్మీకులంతా ఏకతాటిపై నిలవాలి**

**కర్నూలు వైసీపీ ఎమ్మెల్సీ మధుసూదన్ నాయుడు**

**వేలాదిగా తరలివచ్చిన వాల్మీకి నాయకులు**

**నీలి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సభ సక్సెస్..**

**అల్లంపూర్ నుంచి భారీ ర్యాలీ, గజమాలతో స్వాగతం పలికిన వాల్మీకులు**

**అలంపూర్, జూలై15 (నమస్తే ఉదయం):**
రాజకీయాలు వేరైనా పార్టీలు వేరైనా ఎన్నికలు ఏవైనా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాములు ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు.
ఈ సందర్భంగా వారు వైసిపి కర్నూలు ఎమ్మెల్సీ మధుసూదన్ నాయుడు ఆంధ్రప్రదేశ్ టీడీపీ మహిళా కార్యనిర్వాహకురాలు గుడిసె కిష్టమ్మ లతో కలిసి అల్లంపూర్ చౌరస్తాలో ఐక్య వాల్మీకి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రవల్లి మాజీ ఎంపిటిసి నీలి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి ప్రజాప్రతినిధుల సన్మాన సభలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాములు మాట్లాడుతూ.. నా రాష్ట్రంలోని వాల్మీకులను నమ్ముకుని వైకాపా నుండి అదే నమ్మకంతో వాల్మీకులంతా ఏకతాటిపై కొచ్చి నన్ను మూడవసారి గెలిపించారని గుమ్మనూరు జయరాములు అన్నారు. వాల్మీకి సమాజం తమ హక్కుల కోసం పోరాడుతుందని అన్నారు. ఇది గుర్తించిన ఏపీలోని రాజకీయ పార్టీలు వాల్మీకులకు టికెట్లు ఇచ్చి గౌరవిస్తున్నాయని అదే నమ్మకంతో వాల్మీకులంతా ఏకమై వాల్మీకి నాయకులను గెలిపిస్తున్నారని అన్నారు. కానీ తెలంగాణలో ఉన్న రాజకీయ పార్టీలని వాల్మీకుల ఓట్లతో గద్దనెక్కుతూ వాల్మీకులను విస్మరిస్తున్నాయని అన్నారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 6 లక్షల ఓట్లు ఉన్న వాల్మీకులకు టికెట్లు ఇవ్వడం లేదని రాజకీయంగా ఆర్థికంగా అనగదొక్కుతున్నారని ఆయన అన్నారు. భవిష్యత్తులో గద్వాల చక్రం తిప్పే నాయకుడిగా నీలి శ్రీనివాసులు చరిత్ర సృష్టించబోతున్నారని అన్నారు.
అనంతరం ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా వాల్మీకులు అనగా పడుతున్నారని వాల్మీకుల హక్కుల కోసం తాను ఎన్నికల ప్రచారంలో మోడీ సభలో ఆయన దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. ఉత్తర భారత దేశంలో వాల్మీకి సమాజానికి చెందిన వారంతా ఎస్టీలుగా ఉన్నారని కానీ ఏపీ తెలంగాణలో వాల్మీకులు ఎందుకు బీసీలుగా అనగా పడు తున్నారని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేసినట్లు చెప్పారు. కచ్చితంగా వాల్మీకులకు న్యాయం చేస్తానని స్వయంగా ప్రధానమంత్రి మోడీగారి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. వాల్మీకి నాయకులు అన్ని పార్టీలలో ఉండాలని అన్ని ఎన్నికలలో పోటీ చేయాలని టికెట్టు రాకపోయినా ఇండిపెండెంట్గా నిలబడి ప్రజలను చైతన్యపరిచి విజయం సాధించాలని అన్నారు. వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన వాడు ఎవరి నిలబడిన బోయలంతా ఐక్యతతో ఉండి ఓటు వేయాలని అన్నారు.
రాజకీయ పార్టీలు మన సామాజిక వర్గానికి టికెట్లు ఇవ్వకపోతే ధైర్యంగా ముందుకు వచ్చి మా వాడికి టికెట్ ఇస్తేనే మీ పార్టీకి ఓటేస్తామని ధైర్యంగా చెప్పాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అల్లంపూర్ నియోజకవర్గం లో అన్ని మండలాలలో అన్ని గ్రామాలలో వాల్మీకులు పోటీ చేయాలని వారి విజయం కోసం అవసరమైతే నేను కూడా వచ్చి ప్రచారం చేస్తానని అన్నారు. తాను వైసీపీ పార్టీలో ఎమ్మెల్సీ అయిన వాల్మీకులనంతా ఏకతాటిపైకి తీసుకువచ్చే దాన్లో భాగంగా ఈ సభలో పాల్గొంటున్నానని ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ నాయుడు అన్నారు.
మేమంతా రాజకీయాలు వేరైనా పార్టీలు వేరైనా వాల్మీకుల కోసం కలిసికట్టుగా ముందుకు వెళ్తున్నామని ఇదే స్ఫూర్తితో తెలంగాణలో వాల్మీకులు ఐక్యతతో ఉండాలన్నారు.
ఐక్య వాల్మీకి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాయతూరు మద్దిలేటి అధ్యక్షతన ఎర్రవల్లి మాజీ ఎంపీటీసీ నీలి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వాల్మీకి ప్రజాప్రతినిధుల సన్మాన సభకు ముఖ్య అతిథులుగా గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, ఆదోని శాసనసభ్యులు పార్థసారథి, కర్నూల్ వైసీపీ ఎమ్మెల్సీ మధుసూదన్ నాయుడు, గుడిసె కృష్ణమ్మ (టిడిపి రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి) వీరాంజనేయులు మాజీ చైర్మన్ , రామానాయుడు బైరాపురం రమణ, మేడికొండ మాజీ సర్పంచ్ వెంకటేష్ నాయుడు, ధనుంజయ, పైపాడు మోహన్, జగన్మోహన్ నాయుడు, సంజీవ నాయుడు, కృష్ణయ్య, గోకులపాడు శేషు, సంజీవ, మరియు అల్లంపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఐజ రాజోలి వడ్డేపల్లి ఇటిక్యాల మనోపాడు ఉండవెల్లి అల్లంపూర్ మండలాలలోని ఆయా గ్రామాల నుండి సుమారు 8వేల మంది వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాల ఏర్పాట్లు పరిశీలించిన
# కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**బుద్వేల్, జూలై15(నమస్తే ఉదయం):**
మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని పల్లెచేరువు దళిత బస్తీలో బోనాల పండుగ సందర్భంగా చేపట్టాల్సిన సీసీ రోడ్డు మరమ్మత్తు పనులు, రోడ్డు ప్యాచ్ వర్క్, స్ట్రీట్ లైట్స్, డివిజన్‌లోని దేవాల యాలను రాజేంద్ర నగర్ నియోజక వర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి, మైలార్ దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ, జల మండలి అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. అనంతరం కాలనీలోని సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, త్వరతగతిన దేవాలయాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. బోనాల పండుగ సందర్భంగా దేవాలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ, సమస్యలు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజలందరు బోనాల పండుగ ను శాంతియుత వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, కృపాకర్, ఎన్ను శంకర్ రెడ్డి, పాండు యాదవ్, టి. చిన్న, ఇంజనీరింగ్ విభాగం ఏఈ నరసింహ మూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, ఎస్ఎఫ్ఏ సంగీతా, మహేందర్, లోక్ నాథ్, బస్తీ వాసులు పాల్గొన్నారు.



పల్లె చెరువు దళిత బస్తీలో బోనాల పండుగ ఏర్పాట్లు గురించి తెలుసుకుంటున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

# నాగోల్ ఎస్టీపీ ట్రయల్ రన్ ప్రారంభం

**హైదరాబాద్, జూలై 15(నమస్తే ఉదయం):**
ఈ నెలాఖరులోపు నాగోల్ ఎస్టీపీని ప్రారంభానికి సిద్ధం చెయ్యాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఎస్టీపీ ప్రాజెక్టుల్లో భాగంగా ప్యాకేజీ-2 లో నిర్మిస్తున్న నాగోల్ ఎస్టీపీని ఆయన సందర్శించారు. వెట్ వెల్ దగ్గర ఇన్‌లెట్ పంపులను స్విచ్ ఆన్ చేసి ట్రయల్ రన్ ప్రారంభించారు. ఎస్టీపీ ప్రాంగణంలో ఎండీ అశోక్ రెడ్డి పర్యటించి సీసీ రోడ్లు, లైటింగ్ పనుల్ని పరిశీలించారు. అంతర్గత రహదారుల నిర్మాణం సహా.. ముగింపు దశలో ఉన్న పనుల్ని త్వరితగతిన పూర్తి చేసి.. ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎస్టీపీ ప్రాంగణంలోని ఖాళీ స్థలంలో ల్యాండ్ స్కేపింగ్, పూల మొక్కలతో సుందరీకరణ పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం ఎస్టీపీ ప్రాంగణంలో ఎండీ అశోక్ రెడ్డి మొక్క నాటి నీళ్లు పోశారు.
ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం. సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్-2 సుదర్శన్, సీజీఎం, జీఎం, ఎస్టీపీ ఇతర అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఎస్టీపీ ప్రాజెక్టు వివరాలు

నగరంలో మురుగు నీటి వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకుంటోంది. రోజూ ఉత్పన్నమయ్యే మురగు నీటిని వంద శాతం శుద్ధి చేయడానికి వీలుగా ఎస్టీపీల ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది.
ఈ ప్రాజెక్టులో భాగంగా 3 ప్యాకేజీల్లో మొత్తం రూ.3866.41 కోట్ల వ్యయంతో 1259.50 ఎంఎల్డీల సామర్థ్యం గల 31 కొత్త మురుగు నీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీ) నిర్మించ తలపెట్టింది. వీటి నిర్మాణ బాధ్యతను జలమండలిపై పెట్టింది. కాగా వీటిని మొత్తం 5 సర్కిళ్లలో నిర్మిస్తున్నారు. అధునాతన సీక్వెన్సింగ్ బ్యాచ్ రియాక్టర్ టెక్నాలజీతో కొత్త ఎస్టీపీల నిర్మాణం జరుగుతోంది. వీటి నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తే.. రోజూ ఉత్పన్నమయ్యే మురుగును 100 శాతం శుద్ధి చేసే తొలి నగరంగా దక్షిణాసియాలోనే హైదరాబాద్ చరిత్ర సృష్టిస్తుంది.

### ప్యాకేజీల పరంగా వివరాలు

1) ప్యాకేజీ-Iలో అల్వాల్, మల్కాజ్ గిరి, కాప్రా, ఉప్పల్ సర్కిల్ ప్రాంతాల్లో రూ.1230.21 కోట్లతో 8 ఎస్టీపీలను ఏర్పాటు చేయనున్నారు. వీటి ద్వారా 402.50 ఎమ్మెల్డీల మురుగు నీటిని శుద్ధి చేస్తారు.
2) ప్యాకేజీ-IIలో రాజేంద్రనగర్, ఎల్బీ నగర్ సర్కిల్ ప్రాతాల్లో రూ.1355.13 కోట్లతో 6 ఎస్టీపీలను ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడ 480.50 ఎమ్మెల్డీల మురుగు నీటిని శుద్ధి చేస్తారు.
3) ప్యాకేజీ-IIIలో కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి సర్కిల్ ప్రాంతాల్లో రూ.1280.87 కోట్ల వ్యయంతో 17 ఎస్టీపీలను ఏర్పాటు చేసి, ఇక్కడ 376.50 ఎమ్మెల్డీల మురుగు నీటిని శుద్ధి చేయనున్నారు.

### వంద శాతం మురుగు శుద్ధి లక్ష్యంగా..

హైదరాబాద్ అర్బన్ ఆగ్లోమెరేషన్ పరిధిలో ప్రస్తుతం రోజూ 1950 ఎంఎల్డీల మురుగు నీరు ఉత్పన్నమవుతోంది. ఇది జీహెచ్ఎంసీ ప్రాంతంలో 1650 ఎంఎల్డీలుగా ఉంది. ఇప్పటికే 25 ఎస్టీపీల ద్వారా 772 ఎంఎల్డీల మురుగు నీటిని (46 శాతం) శుద్ధి చేస్తున్నారు.
ఇది దేశంలోని ఇతర నగరాలతో పోలిస్తే అధికం. మిగిలిన 878 ఎంఎల్డీల మురుగు నీటిని శుభ్రం చేయడానికి రూ.3866.41 కోట్ల వ్యయంతో కొత్తగా 31 ఎస్టీపీల నిర్మాణాలను ప్రభుత్వం చేపట్టింది. 2036 సంవత్సరం వరకు రాబోయే కాలంలో ఉత్పన్నమయ్యే మురుగును వీటి ద్వారా శుద్ధి చేస్తారు.



నాగోల్ వద్ద ఎస్టిపి ప్లాంట్ ట్రయల్ రన్ చేస్తున్న జలమండలి ఎండి అశోక్ రెడ్డి

## శ్రీశైల భ్రమరాంబిక, మల్లికార్జున స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు దంపతులు

**కూకట్‌పల్లి, జూలై 15 (నమస్తే ఉదయం):** కూకట్‌పల్లి నియోజక వర్గం బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు పుట్టిన రోజు సందర్భంగా పగుడాల శిరీష బాబురావు దంపతులు కలిసి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని స్వామివారికి ఏక వార రుద్రాభిషేకం, స్పర్శ దర్శనం చేసుకొని స్వామి వారి అనుగ్రహాన్ని పొందారు.
ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్ రావు, ఉమాకాంత్, అశోక్ రెడ్డి, భాస్కర్ రావు, సుశీల్ కుమార్, సంతు, శ్రవణ్, మన్మద్ రావు, నర్సింగ్ రావు, రవి, లక్ష్మి, శారద, సుభాషిణి, లత, ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి శాసనసభా పక్ష నాయకుడు మహేశ్వర్ రెడ్డి

## తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం పూర్తి సహకారం అందిస్తుంది

**- బిజెపి శాసనసభాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

**రాజేంద్రనగర్, జూలై15(నమస్తే ఉదయం):** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని బిజెపి తెలంగాణ రాష్ట్ర శాసనసభ పక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ ఎస్వీఎం హోటల్ అత్తాపూర్ లో బిజెపి చేవెళ్ల పార్లమెంట్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అసంబ్లీ ఫ్లోర్ లీడర్ యేలేటి మహేశ్వర్ రెడ్డి . చేవెళ్ళ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో చేవెళ్ళ పార్లమెంట్‌కి సంబంధించిన జాతీయ రహదారులు వికారాబాద్ వరకు ఎంఎం టి సి రైలు బీజాపూర్ హైవే కొరకు రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేస్తే కేంద్ర ప్రభుత్వం పనులు ప్రారంభిస్తామన్నారు.

ఈనెల 18న తాండూరు ,పరిగి అసెంబ్లీ ల సభలు, 19న శేరిలింగంపల్లి, 20వ తేదీన చేవెళ్ళ, రాజేంద్ర నగర్, 21వ తేదీన మహేశ్వరం అసంబ్లీల్లో పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించిన ఓటరు మహాశయులకు కృతజ్ఞతా సభలు ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నాయకులు కార్యకర్తలు వెంటనే స్పందించి సమస్యలను తీర్చాలని నిర్ణయిం చడం జరిగింది.

ఈ సమావేశంలో రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి , మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం , బిజెపి రాష్ట్ర నాయకులు అంజన్ కుమార్, పాపయ్య గౌడ్ ,సెవెళ్ల మహేందర్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, మల్లారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మధు అనంతయ్య గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి
# బండి రమేష్ జన్మదిన వేడుకలు...

**బాణాసంచా పేలుళ్లు...డప్పుల మోతలు... కార్యకర్తల నృత్యాలు...**

**భారీ కేక్ కటింగ్‌లు...అన్నదానాలు...ఉచిత వైద్య శిబిరాలు...మొక్కలు నాటిన కార్యకర్తలు, అభిమానులు...**

**కూకట్‌పల్లి, జూలై 15 (నమస్తే ఉదయం):** కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ జన్మదిన వేడుకలు సోమవారం మూసాపేట రాయల్ ఫంక్షన్ హాల్‌లో కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య అంగ రంగ వైభవంగా జరిగాయి. గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రమేష్ పుట్టినరోజు వేడుకలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసి భారీ కేక్స్ కట్ చేశారు. వేల మంది కార్యకర్తలకు ఇక్కడ అన్నదానం నిర్వహించారు. కెపిహెచ్బి కాలనీలో నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. విద్యుత్ కార్యాలయం వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. రమ్య గ్రౌండ్ వద్ద బచ్చు రాజా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి పేదలకు ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. బచ్చు మల్లి, శివచౌదరి, బాబ్జి ఆధ్వర్యంలో కేపీ హెచ్ బి బస్టాండ్ వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో శేర్లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీష్ గౌడ్, నాగిరెడ్డి, తూము వేణు, పుష్పరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, లక్ష్మయ్య మాజీ కౌన్సిలర్లు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు హాజరై బండి రమేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు, రేష్మ, డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, సంజీవరావు, మేకల మైకల్, ఫణీంద్ర కుమార్, దిండి అరవింద్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు రజితమ్మ, జోజమ్మ, సంధ్యా, యమునా, ప్రసాద్, శివ కుమార్ చౌదరి పిడికిలి గోపాల్ చౌదరి, బొచ్చు మళ్ళీ, బాబ్జి కుమార్, రాజు ముదిరాజ్, లుంగీ రాజు, శేషగిరిరావు, సుందరి పద్మ, రేణుక, సూరిబాబు, అబ్దుల్ బాకీ, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వరరావు, అప్పారావు ,రంగస్వామి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.






రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు బైఠాయించిన అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్లు

## జీవో నెంబర్ 10ని రద్దు చేయాలి

**బుద్వేల్, జూలై15(నమస్తే ఉదయం):** తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం జీవో నెంబర్ 10 ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్‌లు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ పెంచాలని, వీఆర్ ఎస్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయ లక్ష్మి మాట్లాడుతూ, హెల్పర్లకు పాత పద్ధతిలోనే ప్రమోషన్ ఇవ్వాలన్నారు. 24 రోజుల సమ్మె సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయాలని కోరారు. 2023 సెప్టెంబర్ 11 నుంచి అక్టోబర్ 4 వరకు 24 రోజులు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేయడం జరిగిందని తెలిపారు. హెల్పర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, అంగన్వాడి టీచర్లకు రూ. 24 రోజుల సమ్మె కాలం వేతనాలు వెంటనే చెల్లించాలని, వేతనాలు ప్రతినెల 5వ తేదీ లోపల అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ కు చెల్లించాలని, రెండవ పీఆర్సీ ఫైనల్ చేసేటప్పుడు పే స్కేల్ కనీస వేతనం నిర్ణయించాలన్నారు. జిఓ ఎంఎస్‌ఎఫ్ నెంబర్ 10ని రద్దు చేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్‌గా టీచర్స్‌కి రెండు లక్షలు, హెల్పర్స్‌కు ఒక లక్ష ఇస్తూ జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీ ఐ టీ యు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జే.రుద్రకుమార్, మండల కమిటీ సభ్యులు జి.కురుమయ్య, ఎన్.జంగయ్య, గండిపేట్ మండల కన్వీనర్ డప్పు ప్రవీణ్ కుమార్. అధ్యక్షురాలు సుధారాణి. సుమలత. మాధవి.మీనా. సులోచన. అనిత. షమీనా. పద్మ.జయమ్మ. అనేక మంది టీచర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు




ఆర్డిఓ వెంకట్ రెడ్డికి పూల మొక్కను అందజేస్తున్న నారాయణ పాఠశాల ఉపాధ్యాయులు

## పర్యావరణ పరిరక్షణ కోసం భాగస్వాములు కావాలి:ఆర్డిఓ వెంకట్ రెడ్డి

**రాజేంద్రనగర్, జూలై15(నమస్తే ఉదయం):** పర్యావరణ పరిరక్షణ కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు.

వృక్షో రక్షతి రక్షిత.. మానవ మనుగడ, సర్వ జీవుల సుఖజీవనానికి వృక్ష సంపదను రక్షించాలని రాజేంద్ర నగర్ డివిజన్ రెవిన్యూ అధికారి వెంకట్ రెడ్డి అన్నారు. పచ్చదనం-పరిశుభ్రత, మొక్కల పెంపకం పై అత్తాపూర్ నారాయణ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ప్లే కార్డులు పట్టుకుని నినాదాలు చేస్తు చేసిన అవగాహన ర్యాలీకి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా నారాయణ పాఠశాల జోనల్ ఏజియం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు "నీడ, పూలు ఫలాలు ఇవ్వడం మాత్రమేకాక ప్రాణవాయువును నిరంతరం విడుదల చేస్తూ చెట్లు జీవ కోటికి గొప్ప మేలు చేస్తున్నాయని అన్నారు.. ప్రిన్సిపల్ మధుమతి మాట్లాడుతు మన తెలంగాణ రాష్ట్రంలో 24% మాత్రమే పచ్చధనం వుందని దానిని కనీసం 60% రావడానికి ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకట్ రెడ్డి, శ్రీ చైతన్య పాఠశా లల ఏజిఎం శ్రీనివాస్ రెడ్డి, , ప్రిన్సిపాల్ మధుమతి, వైస్ ప్రిన్సిపల్స్ తులసీ, విద్యాదేవి, నైల, ఏఓ సుదర్శన్ , ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న విద్యార్థులు



తెలంగాణ రాష్ట్ర మైనారిటీ గురుకుల విద్యాసంస్థల వైస్ చైర్మన్ ఫహీమ్ ఖురేషీని కలసిన రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ మైనారిటీ విభాగం యువత అధ్యక్షుడు మహ్మద్ గౌస్ అలీ

## మైనారిటీల సంక్షేమానికి బాటలు వేయాలి

**బుద్వేల్, జూలై15(నమస్తే ఉదయం):** మైనారిటీల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర మైనారిటీ గురుకుల విద్యాసంస్థలకు వైస్ చైర్మన్‌గా నియమితులైన ఫహీమ్ ఖురేషీ సహకారం అందించాలని కాంగ్రెస్ పార్టీ రాజేందర్ నగర్ డివిజన్ మైనారిటీ యువజన విభాగం అధ్యక్షుడు మహమ్మద్ గౌస్ అలీ కోరారు. శనివారం మహమ్మద్ గౌస్ అలీ ఫహీమ్ ఖురేషిని మర్యాదపూర్వకంగా కలిశారు. రాజేంద్రనగర్ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

## న్యూ ఎం కె మాడల్ స్కూల్‌లో హరితహారం

**బుద్వేల్, జూలై15(నమస్తే ఉదయం):** సులేమాన్ నగర్ డివిజన్ ఎం ఎం పహాడి ఇమాద్ నగర్ పటేల్ బిల్డింగ్‌లో గల న్యూ ఎం కె మాడల్ స్కూల్‌లో సోమవారం హరిత



హారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ అస్మా బేగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. చిన్నారులకు మొక్కలను అందచేసి ఇళ్ల వద్ద పెట్టాలని సూచించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

## బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాధవరం కృష్ణారావు, నవీన్ కుమార్

**కూకట్‌పల్లి, జూలై 15 (నమస్తే ఉదయం):** కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కే నవీన్ కుమార్ సోమవారం బల్కంపేటలోని శ్రీ ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని




ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలందరూసుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆ తల్లిని వేడుకున్నారు.

### అధిక వర్షాలు పడుతున్న కారణంగా
## జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**గద్వాలజిల్లా ప్రతినిధి, జూలై 15(నమస్తే ఉదయం):** జిల్లాలో వర్షాలు పడుతున్న కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శశికళ తెలిపారు. కురుస్తున్న వర్షాలకు దగ్గు, జలుబు, గొంతు నొప్పి, జ్వరం, కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు, శ్వాసకోశ సమస్యలు, తిన్న ఆహారం జీర్ణంకాక పోవడం వంటివి సీజనల్ వ్యాధులుగా వ్యాపించవచ్చు అన్నారు.. అంతేకాకుండా వర్షాకాలంలో వచ్చే మరి కొన్ని వ్యాధులు ఇన్‌ఫ్లుఎంజా, మలేరియా, డెంగ్యూ జ్వరం, టైఫాయిడ్ జ్వరంతో పాటు హెపటైటిస్- ఏ. ఈ వ్యాధులు ప్రధానంగా వెలుగు చూస్తుంటాయని, అన్నీ వయస్సుల వారు ఈ వ్యాధులు బారిన పడుతుంటారన్నారు. కానీ చిన్న పిల్లలు, వృద్ధుల్లో ఈ వ్యాధుల వలన ఎక్కువ హానీ ఉంటుందని, అందరూ ఇళ్లలో ఆహార పదార్థాలపై మూతలు ఉంచుకోవాలని, నీటిని కాచి వడపోసి త్రాగాలని, తప్పకుండా పరిశుభ్రతను పాటించాలని సూచించారు. భోజనానికి ముందు మరియు మరుగుదొడ్డికి వెళ్లి వచ్చిన అనంతరం సబ్బుతో చేతులు కడుకోవాలని అన్నారు



జిల్లా నందు ఓఆర్ఎస్ డిపోలను ఏర్పాటు చేసి అత్యవసర మందులతో ఇంటింటి ఫీవర్ సర్వే చేస్తున్నారని తెలిపారు. మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఆశా కార్యకర్తలు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్యాధికారులు సిబ్బందితో ఎఎన్ఎంలు, హెల్త్ సూపర్వైజర్లతో, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి, ఎవరికైనా వైద్యము నందు ఇబ్బందులు ఉన్న వారిని తక్షణమే 108 సహాయంతో జిల్లాకు పంపాలని తెలిపారు.



రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎం.వి. భూపాల్ రెడ్డికి వినతిపత్రం అందచేస్తున్న ఏఐటీయుసీ నాయకులు

### మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకిచ్చే
## నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

**బుద్వేల్, జూలై15(నమస్తే ఉదయం):** మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకిచ్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె. రామస్వామి అన్నారు. తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏ ఐ టీ యు సీ) బాధ్యులు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో. సోమవారం రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎం.వి భూపాల్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షులు కెరామస్వామి తో పాటు ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలోని 7 మండలాలు మహేశ్వరం, బాలాపూర్, అబ్దుల్లా పూర్ మెట్, హయత్ నగర్, కొత్తూర్, నందిగామ , శంషాబాద్ మండలాలను అక్షయపాత్రకు ఇవ్వాలని అధికారులు నిర్ణయించారన్నారు. ఈ యొక్క నిర్ణయం అమలు జరిగితే సుమారు 23 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజనం వంటలు చేస్తున్న కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతారన్నారు.

అనేక నష్ట కష్టాలను భరించి మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహించారని గుర్తు చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులుగా పనిచేసే వారంతా బడుగు బలహీన వర్గాలకు చెందినవారన్నారు. కార్మికుల పొట్ట కొట్టే నిర్ణయాన్ని అధికారులు ఉపసమరించుకోవాలన్నారు. గతం నుంచి పనిచేస్తున్న కార్మికులనే కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఈఎస్ ఐ, ఈపీ ఎఫ్, ప్రమాద బీమా సౌకర్యము, డ్రెస్ కోడ్, ఉద్యోగ భద్రత, సమాన పనికి సమాన వేతనం, కార్మికులకు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి కె.చందు యాదవ్, మధ్యాహ్న భోజన కార్మికులు వడ్ల.మంజుల,ఎస్.సంతోష, ఎస్.అండాలు, ఆర్.రాములమ్మ, వై.పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనుల పరిశీలన

**బుద్వేల్, జూలై15(నమస్తే ఉదయం):** బాబుల్ రెడ్డి నగర్‌లోని పోచమ్మ దేవాలయం వద్ద సీసీ రోడ్డు పనులను మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎస్. వెంకటేష్ దగ్గరుండి పర్యవేక్షించారు. వార్డు కమిటీ మాజీ సభ్యులు సోమ శ్రీనివాస్‌తో పాటు స్థానిక నాయకులు రవి, ఉప్పల్ శీను, కిషోర్, కార్తీ క్ ముదిరాజ్, ప్రకాష్, రవిలు పాల్గొన్నారు.




**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733